క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

జూపాడుబంగ్లా: ఎన్నికల వేళ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. జూపాడుబంగ్లా ఎస్‌ఐగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల నిబంధనలను అనుసరించి రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలన్నారు. ఆదోని త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నుంచి ఆయన ఇక్కడకు బదిలీ పై వచ్చారు.

ఊరూరా హోలీ సంబరాలు



రంగులు చల్లుకుని హోలీ సంబరాల్లో మునిగిన చిన్నారులు

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్, పీకే ప్రాగటూరు, అర్లపాడు, పాత, కొత్త ముచ్చుమర్రి, ఎల్లాల, పాలమర్రి, పగిడ్యాల, సంకిరేణిపల్లె, బీరవోలు, లక్ష్మాపురం, తూర్పు, పడమర ప్రాతకోట, ఎం.ఎన్. ఘణపురం, రైతుపల్లె, పడమర వనుములపాడు తదితర గ్రామాల్లోని ప్రజలు హోలీ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకుని ఉత్సాహంగా గడిపారు. అనంతరం కాముని దహనం చేసి సంప్రదాయాన్ని పాటించారు.

మహానందిలో నేడు హుండీ కానుకల లెక్కింపు

మహానంది: మహానంది దేవస్థానంలో మంగళవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి, కోదండరామాలయం, వినాయకనంది, ఆంజనేయ స్వామి ఆలయాలతో పాటు అన్నప్రసాదం, గో సంరక్షణ విభాగం హుండీ కానుకల లెక్కింపు ఉంటుందని చెప్పారు. స్థానిక అభిషేక మండపంలో జరిగే కార్యక్రమానికి సిబ్బంది అందరూ హాజరు కావాలన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



113వ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రంగయ్య తదితరులు

వెలుగోడు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ కోరారు. సోమవారం పట్టణంలోని 109వ బూత్ పరిధిలో ఇలియాస్ ఖాన్, 113వ బూత్‌లో రంగయ్య, 116వ బూత్‌లో ఖాద్రీ, 117వ బూత్‌లో మహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటా పర్యటించి వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో అందించించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని చెప్పారు.


బస్సుయాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు మునీర్‌బాషా, మహబూబ్‌బాషా

ఆత్మకూరు: నంద్యాల పట్టణంలో ఈనెల 28న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సుయాత్రను కార్యకర్తలు విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు మోమిన్, మునీర్‌బాషా, రైతు భరోసా కేంద్రం చైర్మన్ మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేసేందుకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టైగర్‌బాబు, నబిసా, ఉమర్‌అలీ, నిజామొహిద్దీన్, రాజమత్‌రహం, అబ్దుల్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి జయంతి



పూజలందుకుంటున్న అయ్యప్పస్వామి

నంద్యాల(వ్యవసాయం): స్థానిక గుడిపాటిగడ్డలో వెలసిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి జయంతిని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, స్నపన తిరుమంజనసేవ అనంతరం ప్రత్యేక అలంకరించి మహామంగళ హారతులు పట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.శరణం శబరిగిరీషా మిత్ర బృందం ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అర్చకులు గోపి స్వామి, గురుస్వామి లక్ష్మయ్య, శ్రీఅయ్యప్ప సేవా సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నతికి బాటలు

- బాలికల కోసం మండల కేంద్రాల్లో జూనియర్ కాలేజీల ఏర్పాటు
- హైస్కూళ్లు కళాశాలలుగా అప్‌గ్రేడ్
- విద్యార్థినులకు అన్ని రకాల మౌలిక వసతులు
- 2023–24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు



నందికొట్కూరు పట్టణంలోని బాలికల కళాశాల



నిర్మాణంలో ఉన్న బాలికల కళాశాల అదనపు గదులు



నాడు–నేడు కింద నిర్మించిన మరుగుదొడ్లు

ఇది కదా.. అభివృద్ధి

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తోంది. అందులోనూ బాలికా విద్యకు పెద్దపీట వేసింది. బాలికలు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రత్యేకంగా జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసింది. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులకు ఇంగ్లిష్ మీడియంలో ఇంటర్మీడియెట్‌లో చదువుకునే అవకాశం కల్పించింది. దీంతో ఉన్నత చదువులు చదవాలనే బాలికలకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవస్థలు తప్పాయి.

అన్ని రకాల మౌలిక సదుపాయాలు..

2023–2024 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం నియోజకవర్గంలోని పాములపాడు, కొత్తపల్లితో పాటు నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బాలికల కళాశాలలను అందుబాటులోకి తెచ్చింది. హైస్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో విద్యార్థినులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించింది. ఈ జూనియర్ కళాశాలల్లో ఇప్పటికే ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఇంగ్లిష్ మీడియంలో విద్యార్థినులకు ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలు కల్పించగా, వారు మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నారు. ఇందులో విద్యాబోధనకు ఏడు గురు పీజీటీ అర్హతలు గల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను నియమించింది. నందికొట్కూరులోని బాలికల కళాశాలలో 2023–24 విద్యా సంతవత్సరంలో బైపీసీలో–17, ఎంపీసీలో–9 మంది మొత్తం 26 మంది అడ్మిషన్లు పొందారు. ఈ విద్యాసంవత్సరంలో కళాశాలలో రెండు గ్రూపులలో ఎంత మంది విద్యార్థినులైనా చేరేందుకు అవకాశం కల్పించారని ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు.

చదువు మానేయాల్సి వచ్చేది



బాలికల కళాశాల లేకపోతే మా తల్లిదండ్రులు ఇంటర్ చదివించే వారు కాదు. పదోతరగతి తోనే చదువు మానేయాల్సి వచ్చేది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాలికల హైస్కూల్‌ను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్మీడియెట్ విద్యను అమలు చేయడం చాలా సంతోషంగా ఉంది. బాలికల ఇంటర్ విద్యను తెచ్చిన సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

– ఎస్. సాదియా, ఇంటర్ ఫస్ట ఇయర్ ఎంపీసీ, నందికొట్కూరు

సీఎం జగనన్నకు కృతజ్ఞతలు



బాలికల జిల్లా ఉన్నత పాఠశాలల్లో బాలికల కోసం ఇంటర్మీడియెట్ కళాశాలను ఏర్పాటు చేసిన సీఎం జగనన్నకు కృతజ్ఞతలు. కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయి. మరుగుదొడ్లు, మంచినీరు, క్లాస్ రూంలో ఫ్యాన్లు, లైట్లు, బ్లాక్ బోర్డు ఉన్నాయి. అధ్యాపకులు పాఠాలు అర్థమయ్యేలా బోధిస్తున్నారు.

– స్రుతిక, ఇంటర్ ఫస్ట్ ఇయర్, నందికొట్కూరు

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో మంచి ఫలితాలు సాధిస్తాం



బాలికల కళాశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. బైపీసీలో–17 మంది, ఎంపీసీలో–9 మంది బాలికలు ఇంటర్మీడియెట్ ఫస్ట్ ఇయర్ పూర్తి చేశారు. మంచి ఫలితాలు సాధిస్తాం. వచ్చే ఏడాది ఫస్ట్ ఇయర్‌లో చేరేందుకు చాలా మంది బాలికల తల్లిదండ్రులు ముందే వచ్చి అడ్మిషన్లు అడుగుతున్నారు. మొదటి విడతలో నాడు–నేడు కింద నూతన గదులు, మరుగుదొడ్లు ప్రభుత్వం నిర్మించింది. నిర్మాణంలో ఉన్న అదనపు గదులు పూర్తి చేస్తే బాలికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఎంత మంది అయిన చేరవచ్చు.

– పార్వతి హెచ్‌ఎం, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

బస్సుయాత్ర విజయవంతం చేసేందుకు సిద్ధం



బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని సన్మానిస్తున్న సర్పంచు, ఉప సర్పంచు, గ్రామ నాయకులు

నందికొట్కూరు: ఈ నెల 28న నంద్యాలలో జరిగే బస్సుయాత్రను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మాడాపురం సర్పంచు నక్క విజయ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచు, ఉప సర్పంచు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమ్మరి లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్, గోపాలు, సురేంద్ర, మనోహర్, రవి, వినోద్, మల్లయ్య, తదితరులు శాప్ రాష్ట్ర చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సర్పంచు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వెంటే ఉంటామన్నారు. వైఎస్సార్‌సీపీ విజయాన్ని పొత్తులు ఆపలేవన్నారు. సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శివపురం ఎంపీటీసీ శివన్న, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రామసుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ పురుషోత్తంరెడ్డి, నాగలక్ష్మిరెడ్డి, వెంకటరమణ యాదవ్ తదితరులు ఉన్నారు.

వలంటీర్లు అంటే టీడీపీ నేతలకు దడ





ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, వైఎస్సార్‌సీపీలో చేరిన అయ్యపురెడ్డి కాలనీ వాసులు

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- వలంటీర్లను దుర్భాషలాడటంపై మాజీ ఎమ్మెల్యే బుడ్డాపై కన్నెర్ర

ఆత్మకూరు: వలంటీర్లు అంటే తెలుగుదేశం పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలంటీర్లపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ దుర్మార్గంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సమాజం సిగ్గుపడేలా మాట్లాడటం సరికాదని, వలంటీర్లు అంటే మహిళలతో అసభ్యంగా ప్రవర్తించేవారిగా, సంఘవిద్రోహులకు సమాచారం ఇచ్చే ద్రోహులుగా చిత్రీకరించడం దారుణమన్నారు. బంధువుల ఇంటికి వెళ్తే కూడా చితకబాదమని, అవసరమైతే తన మనుషులు వచ్చి దెబ్బలు వేస్తారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొనడంతో వలంటీర్లు మనోవేదనకు గురవుతున్నారన్నారు.

కరోనా సమయంలో వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

కరోనా సమయంలో వలంటీర్లు చేసిన సేవలు ప్రపంచ దేశాలు ప్రశంసించాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాంటి వ్యవస్థ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు ప్రశంసిస్తే టీడీపీ, జనసేన నాయకులు విమర్శించడం సిగ్గుచేటన్నారు. ప్రతి పేదవాడి ఇంటి వద్దకు తెల్లవారుజామునే సంక్షేమ పథకాలు అందించడంతో ఆ పార్టీ నాయకుల కడుపులో మంట లేసిందని ఎద్దేవ చేశారు. వారి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ పేరుతో కార్యకర్తలు జేబులు నింపుకున్నారని, ప్రస్తుతం వలంటీర్లు స్వచ్ఛందంగా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందించడంతో వారి కడుపులు మండి నోటికి వచ్చినట్లు దుర్భషలాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. వలంటీర్లను దూషించినందుకు ఆయనపై ఎన్నికల అధికారులు 504, 506, ఐపీసీ 155(3) సీపీసీ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ఆయన వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్, కో ఆప్షన్ సభ్యుడు రషీద్, వరాల మాలిక్, విజయచౌదరి, కలీముల్లా, నాగరాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ, జనసేన, టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలో చేరిక

పట్టణంలోని అర్బన్‌కాలనీ, అయ్యప్పరెడ్డినగర్‌లలో భారీ చేరికలు జరిగాయి. బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీకి చెందిన నూర్‌అహమ్మద్, అజ్మతుల్లా, గోపాల్, అంకన్న, లాజర్, వెంకటేశ్వరగౌడ్, మహేష్, జనసేనకు చెందిన అలీబాషా, అంజి, మహబూబ్‌బాషా, మాలిక్‌బాషా, అతావుల్లా, మహమ్మద్‌హుసేన్, సలాంబాషా, టీడీపీకి చెందిన కొయ్యనూర్, బషీర్‌ఖాజా, కృష్ణా, నూర్‌బాషాతో పాటు 40కుటుంబాల సభ్యులు ఆయా పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే అయ్యపురెడ్డినగర్‌లో నిరంజన్‌వలి, రహంతుల్లా, మాసుంవలి, జిలానీ, వలిబాషా, చిన్నబాషా, ఖాజా, మాబుతో పాటు 40కుటుంబాలు ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన గెలుపు కోసం వైఎస్సార్‌సీపీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముస్లింలు అయినా బీజేపీలో ఉండి ఎన్నో సంవత్సరాలుగా ఆదరణ లేకపోవడంతో ఆ పార్టీ కూటమిని వీడి తనవెంట వచ్చారన్నారు. వారిని సొంత తమ్ముళ్లగా చూసుకొని, వారికి సహాయసహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్, అంజాద్‌అలీ, వరాల మాలిక్, బోయరాముడు, వార్డు కౌన్సిలర్ బోయలక్ష్మమ్మ, విజయచౌదరి, విజయ్, నాగరాజు, కలీముల్లా, పాన్‌బాషా, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోరే ఏకైక నాయకుడు జగన్



నందికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దారా సుధీర్

- వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించుకుందాం
- నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్

కొత్తపల్లి: రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోరుకునే ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న నాయకుడికి మనం అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. సోమవారం మండలంలోని నందికుంట, బావాపురం గ్రామాలలో సర్పంచు నిత్యలక్ష్మీదేవి, దుద్యాల గ్రామంలో సర్పంచు చందమాల శోభలత, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దారా సుధీర్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ సేవలను ఇంటింటికీ అందించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహిళా సంక్షేమం కోసం పొదుపు రుణాల మాఫీ, సున్నావడ్డీ, వైఎస్సార్ ఆసరా, చేయూత వంటి పథకాలను, విద్యార్థులకోసం అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్ మెంట్, విదేశీ విద్యా దీవేన,అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం అమలు చేశారని చెప్పారు.

వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించుకుందాం

వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరుపున ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను గెలిపించుకోవాలని లేకపోతే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందని దారా సుధీర్ అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకట రమణ(రంగ), ఎంపీటీసీ బాలరాజు, కో–ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, శివపురం ఎంపీటీసీ శివన్న, ఎర్రమఠం సర్పంచు బాల ఎల్లయ్య, సింగల్ విండో మాజీ చైర్మన్ రామసుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, శేఖర్, మన్సూర్, ప్రవీణ్ కుమార్, వై.వి శ్రీనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1న అంతర్ రాష్ట్రస్థాయి పాలబండ లాగుడు పోటీలు

కొత్తపల్లి: మండలంలోని ఎం.లింగాపురం గ్రామంలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఏప్రిల్ 1న సీఎస్‌ఐ చర్చి సంఘపెద్దలు, సంఘస్తులు, గ్రామపెద్దల సమక్షంలో అంతర్ రాష్ట్రస్థాయి పాలబండ లాగుడు(6 పళ్ల విభాగం)పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు పాపారాయుడు, మునిస్వామి, వసంతరావు, ఇసాకులు సోమవారం తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఏప్రిల్ 1 లోపు ప్రవేశ రుసుము రూ.400 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20 వేలు, రూ.10వేలు, రూ.5 వేలు, రూ.4వేలు దాతల సహకారంతో అందజేస్తామన్నారు. పందెంలో పాల్గొనే వారికి భోజన వసతి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్ 96769 19274, 95735 30046, 79959 72488, 91210 94853 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మహానందీశ్వరుడికి పల్లకీ సేవ



మహానందిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర అవధాని, అర్చకులు మహానందీశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో పల్లకీలో కొలువైన స్వామి, అమ్మవార్లకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, హారతిపూజలు, అలంకార, ఉత్సవ పూజలు నిర్వహించారు. బలిహరణ పూజలు చేసిన అనంతరం ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ధ్వజస్తంభం వద్ద స్వామి, అమ్మవారి దంపతులకు హారతి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

కొనసాగుతున్న భక్తుల సందడి

మహానందిలో సోమవారం భక్తుల సందడి కొనసాగింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పలు ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. స్థానిక కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు. రాత్రి స్వామివారి దంపతులకు వేదపండితులు రవిశంకర అవధాని ఆధ్వర్యంలో యాగశాలలో ఏకాంత సేవ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆలయ పూజారి మృతి

మిడుతూరు: మండలపరిధిలోని 49 బన్నూరు గ్రామానికి చెందిన (చౌట్కూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి, ఆంజనేయ స్వామి పూజారి) సత్యనారాయణ శర్మ (80) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆలయ ఈఓ ఏడీ వెంకటరమణ గ్రామానికి చేరుకొని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు శివయ్య, శేఖరయ్య పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

మిడుతూరు: మండలపరిధిలోని చౌట్కూరు గ్రామానికి చెందిన మాసుం బీ గ్రామంలో సారా విక్రయిస్తుండగా సమాచారం మేరకు ఆమెను అదుపులోకి తీసుకున్నామని ఎస్‌ఐ జగన్‌మోహన్ తెలిపారు. ఆమె వద్ద నుంచి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని, రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సరస్వతి

పాములపాడు: మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సరస్వతి సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని ఏయే గ్రామాల్లో సమస్య ఉందని ప్రశ్నించారు. సీజనల్ బోర్ల గురించి ఆరా తీశారు. ప్రస్తుతం ఎక్కడా పెద్దగా సమస్య తలెత్తలేదని, సీజనల్ బోర్ల మరమ్మతులు చేయిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసులు నాయుడు, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకుల ఫొటోలు, ఫ్లెక్సీలు ఉండరాదు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫొటోలు, ఫ్లెక్సీలు ఉండరాదని ఎంపీడీఓ సరస్వతి సూచించారు. ఎంసీసీలో భాగంగా సోమవారం మండలంలోని రుద్రవరం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని అంతర్గత వీధుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఉన్నారు.

వెలుగోడు నుంచి వేంపెంటకు తాగునీరు



వేంపెంట గ్రామంలో జీఎల్‌ఎస్‌ఆర్ ట్యాంకును పరిశీలిస్తున్న రామలింగేశ్వరరెడ్డి, నాయకులు

పాములపాడు: వెలుగోడు మండలంలోని స్కీం నుంచి వేంపెంట గ్రామానికి నీటిని సరఫరా చేయించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వేంపెంట గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో.. వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో మాట్లాడారు. వెలుగోడు నుంచి గుంతకందాలకు సరఫరా అవుతున్న నీటిని వేంపెంట గ్రామంలోని జీఎల్‌ఎస్‌ఆర్ ట్యాంకుకు సరఫరా చేసి, అక్కడి నుంచి గ్రామంలోకి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకుగాను గుంతకందాల గ్రామం వద్ద వాల్వు తిప్పడానికి ప్రత్యేకంగా మనిషిని ఏర్పాటు చేయాలని, వేతనం సొంత నిధుల నుంచి ఇస్తానని చెప్పారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎల్వీ రమణారెడ్డి, తుమ్మలూరు సర్పంచు వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి మధుసూదన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘు రెడ్డి, ఏసురత్నం, భాస్కర్ తదితరులు ఉన్నారు.

అటవీ సంపదను అక్రమంగా తరలిస్తే చర్యలు



స్వాధీనం చేసుకున్న వెదురు కర్రలు

మహానంది: అటవీ సంపదను అక్రమంగా తరలిస్తే అటవీహక్కుల చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని బండిఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్‌ఝా హెచ్చరించారు. బండిఆత్మకూరు మండలం ఎస్‌ఆర్ కుంట సౌత్‌బీట్‌లోని బొమ్మ రస్తా ప్రాంగణంలో సైకిళ్లపై వెదుర్లను అక్రమంగా తరలిస్తున్న పలు గ్రామాలకు చెందిన తొమ్మిది మందిని సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఎఫ్ఆర్‌ఓ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన జూటూరు, నారాయణాపురం రస్తాలో మహానందికి చెందిన సురసుర చంద్ర ఏపీ 39 టీవై 7287 నెంబరు కలిగిన ఆటోలో రూ. 50వేల విలువ చేసే 600 వెదుర్లను తరలిస్తుండగా పట్టుకుని ఆటోను సీజ్ చేసి కార్యాలయంలో ఉంచామని చెప్పారు. ఈ దాడుల్లో మొబైల్ పార్టీ డీఆర్‌ఓ నాగేంద్రనాయక్, సిబ్బంది తేజ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారన్నారు. ఇదిలా ఉండగా పట్టుబడిన సురసుర చంద్ర టీడీపీ నాయకుడు కావడం గమనార్హం.